ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

సుభాష్‌నగర్, జనవరి 13 : నగరంలోని దుబ్బ మున్నూరుకాపు గార్డెన్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రతినిధి డాక్టర్ అన్నదానం వెంకటసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. హిందుత్వం భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో యోగా ప్రభాకర్, నగర ప్రతినిధి శ్రీనివాస్, ఆర్మూర్ దత్తు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పాక్లెయిన్, టిప్పర్ల సీజ్

నవీపేట, జనవరి 13: మండల కేంద్రంలోని లింగంగుట్ట ఏరియా నుంచి శుక్రవారం రాత్రి మొరం తరలిస్తున్న టిప్పర్లు, పాక్లెయిన్‌ను సీజ్ చేసి భూగర్భగనుల శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కొంతమంది అక్రమార్కులు అనుమతులు లేకుండా రాత్రివేళలో మొరం తరలిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వసంతోత్సవం

సుభాష్‌నగర్, జనవరి 13: జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి చక్రంగుడిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వసంతోత్సవాలను శనివారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు హయగ్రీవాచారి ఆధ్వర్యంలో లక్ష్మి, శ్రీదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న తాహెర్ బిన్ హందాన్

సిరికొండ, జనవరి 13 : మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ శనివారం అభినందించారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన గణిత, సైన్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభకనబర్చి, జిల్లాస్థాయికి ఎంపిక కావడంపై అభినందించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రిన్సిపాల్ నర్సయ్య, లింగం, నాగేశ్ పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ నగరంలోని మార్వాడీగల్లీలో ఉన్న తన నివాసంలో శనివారం అయ్యప్ప మహ పడిపూజను నిర్వహించారు. వేద పండితుడు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజకార్యక్రమాలు కొనసాగాయి. పూజ అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

– వినాయక్‌నగర్, జనవరి 13

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Jeedi Rajendhar** S/o. Veerappa, Age 51 Yrs, Occ:Business, R/o.H.No.13-11/4, Rajaram Nagar colony, Bheemgal Village, Bheemgal (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatso ever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the RCC Roofed Shop Room No.1 in bearing House No.(14-1/1) Admeasuring total site area = 14'-2"x10'-0"=141.60 Sq.fts or 15.73 Sq.Yds or 13.15 Sq.Mtrs and RCC Roof Built up area 14'-2" X 10'-0"=141.60 Sq.fts, property situated at Bheemgal Village and Mandal, Nizamabad District, within the limits of Municipality, Bheemgal, under the Jurisdiction of Regn.Sub Dist Bheemgal and Dist Regn. Nizamabad (Subject matter to the Regd. Sale deed Doct No.258/2011 Dtd. 08.02.2011) **Bounded as below: North:** Open Place of Vendor, **South:** Babapur to Bheemgal Road, **East:** Room of Vendor, **West:** Shop Room No.2 of Vendor in H.No.14-1/1.

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

పథకాలపై అవగాహన

ధర్పల్లి/ కోటగిరి, జనవరి 13 : ధర్పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమన్ని శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలను ఎంపీడీవో లక్ష్మణ్ వివరించారు. ప్రత్యేక ప్రచార వాహనం ధర్పల్లికి చేరుకోగా.. పథకాలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోతంగల్, హంగర్గాఫారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆరోగ్య విస్తీర్ణ అధికారి గోవర్ధన్ వివరించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పోతంగల్ సూపర్‌వైజర్ సుమలత, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, సర్పంచులు వర్ని శంకర్, ఎజాజ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులు యాదవ్, నిర్మల, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

KSHATRIYA COLLEGE OF ENGINEERING

approved by AICTE, New Delhi & affiliated to JNTUH, Hyderabad
NH-63, Chepur - Armoor , Dist: Nizamabad - 503 224, TS, Mob:99892 88829
www.kcea.ac.in Email: kcea.es@gmail.com

NOTIFICATION FOR FACULTY RECRUITMENT

Applications are invited for the following positions:

Position	Departments
Professors, Associate Professors, Assistant Professors, Programmers and Lab Technicians	CIV, EEE, MEC, ECE, CSE, Mathematics, Physics, Chemistry, English and MBA

Qualifications and Experience as per AICTE Norms.
Send your resume along with copies of certificates to **kcea.es@gmail.com** latest by **18-01-2024**
Interviews will be held at college premises for the shortlisted candidates.
Sd/- Principal, KCEA

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, JABBAR, R/o. H.No. 3-95/1, Gudi Thanda, Yacharam, Sadashiva Nagar, Kamareddy-503 114, TS. Changed My Name to BANOTH JABBAR, S/o. Sakkaram.
NT-319334

CHANGE OF NAME

★I, KOYYALA VIJAYKUMAR, R/o. H.No. 8-100, Narsingpally, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to KOYYALA VIJAYKUMAR GOUD, S/o. Koyyala Gangadhar.
NT-319334

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగిసిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ

బోధన్/ కోటగిరి, జనవరి 13: బోధన్ పట్టణంలో ప్రజాపాలన సభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం ముగిసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ తెలిపారు. వార్డుల వారీగా ఏర్పాటు చేసిన అర్జీల స్వీకరణ కేంద్రాల్లో ఈనెల 6వరకు ప్రతి కుటుంబానికి చెందిన అర్జీలను స్వీకరించారు. వీటి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. పట్టణంలో స్వీకరించిన 22,080 కుటుంబాలకు చెందిన అర్జీలను ఆన్‌లైన్ చేయించామని కమిషనర్ వివరించారు.

ఉమ్మడి కోటగిరి మండలంలో ప్రజాపాలన కార్యాక్రమానికి 16,332 దరఖాస్తులు రాగా.. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ శనివారం పూర్తనట్లు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి తెలిపారు.

మోర్తాడ్ మండలంలో..

మోర్తాడ్, జనవరి13: మండలంలోని పది గ్రామాలకు చెందిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ ముగిసింది. దరఖాస్తులను గ్రామ కార్యదర్శి బాధ్యునిగా చేసి ఆన్‌లైన్ నమోదు చేయించారు. మోర్తాడ్ మండలంలో 11371 దరఖాస్తులు రాగా, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఈజీఎస్, ఐకేపీ, ఎంఈవో కార్యాలయాల సిబ్బందితో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు.

ఆన్‌లైన్ ప్రక్రియను బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌తో కలిసి పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్

'అవిశ్వాసం' అవాస్తవం

డైరెక్టర్లతో కలిసి మాట్లాడుతున్న విండో చైర్మన్ భూమారెడ్డి

రెంజల్, జనవరి 13: తన చైర్మన్ పదవిపై కొందరు అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు శనివారం ఓ దినపత్రికలో (నమస్తే తెలంగాణ కాదు) ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని దూపల్లి విండో చైర్మన్ భూమారెడ్డి కొట్టిపారేశారు. దూపల్లి సహకార సంఘంలో 11 మంది డైరెక్టర్లతో కలిసి శనివారం విండో చైర్మన్ భూమారెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. తనకు పదవిపై వ్యామోహం లేదని, తప్పుడు ప్రచారంతో సహకార సంఘానికి, డైరెక్టర్లపై నిందమోపితే ఊరుకోబోమని హెచ్చరించారు. నాలుగేండ్లుగా ఏనాడూ రాజకీయం చేయలేదని, అభివృద్ధిని అకాంక్షించి డైరెక్టర్లు కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో రూ.90లక్షల ఆదాయంతో సహకారం సంఘం లభాల బాటలో నడుస్తున్నదని పేర్కొన్నారు. సమావేశంలో ధనూర్ గంగాధర్, రాజు, రాజ్‌రెడ్డి, పల్లెసాయిలు, వరలక్ష్మి, రాంరెడ్డి, సాయమ్మ, రవి, మంతం గంగారాం, కాశం సాయిలు, దేవిసింగ్ పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

ఆర్మూర్‌టౌన్, జనవరి13: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న తపస్వీ నిలయం అనాథ ఆశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్ అధ్యక్షుడు మోహన్‌దాస్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

సంతలో బైక్ చోరీ

నవీపేట, జనవరి 13: మండల కేంద్రంలో శనివారం జరిగిన మేకల సంతలో ఓ బైక్ చోరీకి గురైనట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి చెందిన జి.నిఖిల్ శనివారం నవీపేట మేకల సంతలో జీవాల కొనుగోలు కోసం వచ్చాడు. బైక్‌ను పార్క్‌చేసి సంతలో మేకలను కొనుగోలు చేసుకొని వచ్చే సరికి చోరీకి గురైందని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ వలకు మరో ఉద్యోగి

■ రూ. 70వేలు పోగొట్టుకున్న బాధితుడు

శక్కర్‌నగర్, జనవరి 13: బోధన్ పట్టణంలోని మరో ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలకు చిక్కాడు. నిజామాబాద్‌కు చెందిన షాకీర్ అలీ అనే వ్యక్తి బోధన్‌లోని ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన తాను ఎస్‌బీఐ ద్వారా పొందిన క్రెడిట్‌కార్డులో రివార్డు పాయింట్స్‌ను చెక్‌చేసే క్రమంలో ఓ లింక్‌రావడంతో దానిని ఓపెన్ చేసి, పూర్తి వివరాలు పొందుపరిచాడు. ఈ క్రమంలో మొదటి విడుతలో ఆయన క్రెడిట్ కార్డు నుంచి రూ.35వేలు కట్ అయ్యాయి. మరోమారు ఇదే క్రమంలో మరో రూ.35 వేలు కట్ కావడంతో క్రెడిట్‌కార్డును బ్లాక్ చేయించాడు. అనంతరం బోధన్ పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

స్నేహితుల స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ ఎంపీపీ శేఖర్

కమ్మర్‌పల్లి, జనవరి 13: కోనసముందర్ గ్రామంలో మిలీనియం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో స్నేహితుల స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ శనివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను వైస్‌ఎంపీపీ శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిలీనియం ఫ్రెండ్స్ సభ్యుడు మునిగంటి గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన యాట రాజేశ్, మనోహర్, గమ్మత్ రత్నాకర్ స్మారకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు అందిస్తామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన సర్పంచ్ రూప రాజు, ఉప సర్పంచ్ పెరం లింబాద్రి, సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి

ఏర్గట్ల/నవీపేట, జనవరి 13: ఏర్గట్ల మండల కేంద్రం పంచాయతీ, మండలంలోని తొర్తి గ్రామ పంచాయతీలో ప్రజలకు మండల అధికారులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు ఎటువంటి లబ్ధి ఉంటుందో అధికారులు వివారించారు. అనంతరం ఏర్గట్ల గ్రామ పంచాయతీ వద్ద ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమల్లో సర్పంచ్ కుండ నవీన్, ఎంపీడీవో కర్నె రాజేశ్, ఏపీఎం శ్యామ్, ఎంపీవో శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండల కేంద్రంలో ..

నవీపేట మండల కేంద్రంలో అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఏటీఎస్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, స్థానిక వైద్యుడు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీవో రామ కృష్ణ, ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నందిపేట్, జనవరి 13: మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్

నందిపేట్, జనవరి 13: డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సర్పంచ్ లోక సత్తెవ్వ, ఉప సర్పంచ్ అర్గుల్ రవి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. గెలుపొందిన జట్లకు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేయనున్నారు.

నాగ్‌పూర్‌కు చేరిన 'పాదుకా' పాదయాత్ర

శక్కర్‌నగర్, జనవరి 13: ఈనెల 22న అయోధ్యలో శ్రీ రామ భవ్యమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఎడపల్లి శ్రీరామ మఠం వంశజులు, చిలుకూరు శివాలయ ప్రధాన అర్చకుడు శ్రీ రామదాసి సురేశ్ ఆత్మారాం మహారాజ్ చేపట్టిన 'పాదుకా పాదయాత్ర' వారం రోజులకు నాగ్‌పూర్‌కు చేరుకున్నది. శ్రీ రామ పాదుకలను తెలంగాణలో ప్రతిష్ఠించాలనే సంకల్పంతో అయోధ్యలో ఈనెల 6న వాటికి పూజలు నిర్వహించి అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదుకలను కొండ గట్టు వద్ద ఒకజత, బోధన్ నర్సాపూర్ శివారులో శ్రీదివ్య సంజీవనీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మరోజతను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

నాగ్‌పూర్‌కు చేరుకున్న పాదయాత్ర

అయోధ్య రాముడి పూజిత అక్షింతల పంపిణీ

ధర్మారం(ఎం)లో అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

వేల్పూర్‌లో అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి/కోటగిరి/సారంగాపూర్/ వేల్పూర్/ నందిపేట్/ఆర్మూర్, జనవరి 13: జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండ గ్రామంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభాయాత్రను శనివారం నిర్వహించారు. గ్రామంలోని రామ మందిరం నుంచి శోభాయాత్ర ప్రారంభించగా.. మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కపత్రి సురేశ్, ఎంపీటీసీ సంకెపల్లి పద్మ, వీడీసీ సభ్యులు, ఉప సర్పంచ్ ఈర్ల భూమేశ్, అన్వేశ్‌రెడ్డి, లింగారెడ్డి, శేఖర్ గౌడ్, యోగానంద్‌గౌడ్, విలాస్ తదితరులు పాల్గొన్నారు. పోతంగల్ మండలంలోని సుంకినిలో అయోధ్య రాముడి అక్షింతలను శనివారం ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. రూరల్ మండలంలోని ధర్మారం(ఎం)లో శుక్రవారం రాత్రి అయోధ్య రాముడి పూజిత అక్షింతల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణ మహారాజ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని హనుమాన్ మందిరంలో పూజలు చేసిన అనంతరం పిట్ల కృష్ణ మహారాజ్ అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను వేల్పూర్ మండల కేంద్రంలో శనివారం ఇంటింటికీ పంపిణీ చేసినట్లు అయోధ్య ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. నందిపేట్ మండలంలోని తల్వేద గ్రామంలో ఆయోధ్య పూజిత అక్షింతలను గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ఆర్మూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సురేశ్ బాబుకు రాముల వారి అక్షింతలను అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అందజేశారు.

నేడు 'జాగృతి' ఆధ్వర్యంలో భోగి

ఖలీల్‌వాడి, జనవరి 13 : భారత జాగృతి ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఉదయం 6 గంటలకు భోగి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ అవంతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మేయర్ దండు నీతూకిరణ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడాకారిణులకు అభినందన

క్రీడాకారిణులను అభినందిస్తున్న ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి

సారంగాపూర్, జనవరి 13 : మోపాల్ మండలం బోర్గాం గ్రామానికి చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారిణులను ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి శనివారం అభినందించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు శ్రీజ, శ్రేష్ఠ, లాస్యప్రియ ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తూ తెలంగాణ జట్టు తరఫున ఆడారు. వీరు చదువుతోపాటు ఆటల్లో ప్రతిభ కనబరుస్తుండడంపై అభినందించారు. వీరికి మంచి శిక్షణ ఇవ్వాలని, కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని కోచ్ నాగరాజుకు సూచించారు.

మొరం అక్రమ తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ దాడి

■ మూడు టిప్పర్లు, జేసీబీ సీజ్, ముగ్గురి అరెస్టు

వినాయకనగర్/ మోపాల్ (ఖలీల్‌వాడి), జనవరి 13 : మోపాల్ మండల పరిధిలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం టాస్క్‌ఫోర్స్ టీమ్ దాడులు నిర్వహించింది. వడ్డెర కాలనీలో అక్రమంగా మొరం తవ్వకాలు చేస్తున్న ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ అంజయ్య, అజయ్‌బాబు సిబ్బందితో దాడి చేశారు. వే బిల్లులు లేకుండా మొరం తవ్వుతున్న ఒక జేసీబీ, టిప్పర్‌ను సీజ్ చేశారు. మోపాల్ పరిధిలో అక్రమంగా మొరం తరలిస్తున్న మరో రెండు టిప్పర్లను సీజ్ చేసి, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. టాస్క్‌ఫోర్స్ టీమ్‌తోపాటు మోపాల్ ఏఎస్సై రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కోటగిరి, జనవరి 13 : పోతంగల్ మండలంలోని హెగ్డోలి, చేతన్‌నగర్ గ్రామాల్లో పేకాటస్థావరంపై పోలీసులు దాడిచేశారు. పేకాటరాయుళ్లను పట్టుకొని, వారి నుంచి రూ.13,890 స్వాధీనం చేసుకున్నట్లు కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. హెగ్డోలి శివారులో రూ.8,880, చేతన్‌నగర్‌లో రూ.5010 సీజ్ చేసి, 10 మంది జూదరులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

బోరుబావి తవ్వకం పనులు ప్రారంభం

ఇందల్వాయి, జనవరి 13 : మండలంలోని గన్నారంలో ఉన్న మహిళా భవనం వద్ద బోరుబావి తవ్వకం పనులను ఎంపీటీసీ లావణ్యారవి శనివారం ప్రారంభించారు. జడ్పీటీసీ 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరు చేసిన సుమనా రవిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు, గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు బొడ్డు గంగాధర్, కుంట గంగారెడ్డి, కుంట రాంరెడ్డి, రాకేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మహిళలకు క్రీడాపోటీలు ..

ఇందల్వాయి, జనవరి 13 : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలకేంద్రంలో క్రీడాపోటీలను శనివారం నిర్వహించారు. ఎల్లప్పుడూ పనులతో తీరిక లేకుండా మహిళలకు ఉల్లాస వాతావరణాన్ని కల్పించేందుకు ఆటల పోటీలు నిర్వహించినట్లు పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారితో పాటు పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి మురళి, వాసరి మోహన్, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అషూర్, పీవోడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి గౌరి, లలిత, శకుంతల, బాలమణి, రజిత, సమీనా, శారద పాల్గొన్నారు.

వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో 'సంక్రాంతి'

భోగి కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

ఖలీల్‌వాడి, డిసెంబర్ 13 : నగర శివారులోని వరుణ్ మోటర్స్ ఆధ్వర్యంలో షోరూం ప్రాంగణంలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేశారు. అనంతరం మహిళా సిబ్బందికి ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వరుణ్ మోటర్స్ జనరల్ మేనేజర్ రమణ గుప్తా, సుమన్, అశోక్, శ్రీనివాస్, నర్సింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

ఆర్మూర్, జనవరి13: పట్టణంలోని చిన్న బజార్‌లో ఉన్న సోమవంశ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేసినట్లు సమాజ్ అధ్యక్షుడు హజారి మదన్‌మోహన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాందేష్ సంగీత, సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

అశోక్‌సాగర్ వద్ద రాస్తారోకో

■ స్ట్రీట్ లైట్స్, డివైడర్ ఏర్పాటు చేయాలని డిమాండ్
■ స్తంభించిన ట్రాఫిక్

నిరసన తెలుపుతున్న స్థానికులు

వినాయకనగర్, జనవరి 13 : నగర శివారులోని నెహ్రూనగర్ పరిధిలో ఉన్న అశోక్‌సాగర్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతోపాటు ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న విషయం తెలిసిందే. రోడ్డుప్రమాదం జరిగిన ప్రాంతం ప్రమాదకరంగా ఉందని, రోడ్డు ప్రమాద నివారణకోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, లైట్లు కూడా సరిగ్గా లేవని స్థానికులు, బాధిత కుటుంబీకులు శనివారం ధర్నా చేశారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచి పోయాయి. ప్రమాదం జరిగిన స్థలంలో స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో చీకటిగా ఉంటుందని, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే స్ట్రీట్ లైట్లు, డివైడర్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సౌత్ రూరల్ సీఐ వెంకట నారాయణ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి నిరసనకారులకు సముదాయించారు. సరైన హామీ ఇస్తే తప్ప ఆందోళన విరమించబోమని వారు స్పష్టంచేయడంతో, సీపీతో మాట్లాడి వారం రోజుల్లో అవసరమైన ఏర్పాట్లు చేయిస్తామని ఆందోళన విరమించారు.